వినియోగదారుల మన్ననలను పొందాలి

అల్వాల్: ఓల్డ్ అల్వాల్ అంబేడ్కర్‌నగర్‌లో చికెన్‌మార్ట్‌ను గురువారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్‌తో కలసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. శుభ్రత గల చికెన్‌ను విక్రయించాలని, వినియోగదారుల మన్ననలు పొందాలని సూచించారు. నిర్వాహకులు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నిమ్మ అశోక్‌రెడ్డి, యాదగిరి, సంతోష్‌రెడ్డి, బొబ్బిలి సురేందర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, బలవంతరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, చికెన్ సెంటర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్ష, కార్యదర్శి ఎన్నిక



మల్లాపూర్: అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిని ఓటింగ్‌తో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా కర్రె శంకర్, ప్రధాన కార్యదర్శిగా మెండ రఘువరన్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు పీవీ.రమణ, లక్ష్మణ్, పీజీ సుదర్శన్ తెలిపారు. వీరి పదవీకాలం రెండేళ్లు ఉంటుందన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ అందజేత



సీఎం రిలీఫ్ ఫండ్ అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు

మౌలాలి : అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. గురువారం వినాయకనగర్‌కు చెందిన మల్లయ్యకు రూ.60 వేలు, సీఎం సహాయనిధి, ఎల్లమ్మకు రూ.48 వేల సీఎం సహాయనిధి పత్రాలను వారి కుటుంబసభ్యులకు అందజేశారు. జీఎన్‌వీ సతీష్‌కుమార్, బీకే శ్రీనివాస్, లక్ష్మీకాంత్‌రెడ్డి, రాందాస్, సంతోష్‌ముదిరాజ్, సంపత్‌గౌడ్, శంకర్, బాలరాజ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేసే వరకు పోరాటం



కాసం మహిపాల్ రెడ్డి, బీఆర్‌ఎస్ నేత

కాప్రా: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు పోరాటం చేస్తూనే ఉంటామని, బీఆర్‌ఎస్ నేత కాసం మహిపాల్ రెడ్డి అన్నారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని ఆరోపించారు. ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి



ట్రోఫీని అందజేస్తున్న పాఠశాల డైరెక్టర్ శివకుమార్

మల్లాపూర్: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కుడా ముఖ్యమని, నాచారం అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ శివకుమార్ అన్నారు. గురువారం అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ హబ్సిగూడ, నాచారం ఆధ్వర్యంలో స్కూల్ స్పోర్ట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విజేతలకు ట్రోఫీలను ప్రదానం చేశారు. శివకుమార్ మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ధృడత్వానికి ఎంతగానో దోహదపడుతాయన్నారు. పాఠశాల కరస్పాండెంట్ సీహెచ్, కల్పన, ప్రధానోపాధ్యాయురాలు నిషాత్ అంజుమ్ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

ఉప్పల్: చిలుకేశ్వర ఆంజనేయస్వామి ఆలయంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అయ్యప్పస్వామి మహాపడి పూజకు చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్‌ముదిరాజ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. సంఘ సేవకులు అంబర్‌పేట్ శంకర్, బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్, బీఆర్‌ఎస్ నేతలు పాల్గొన్నారు.



మహాపడి పూజకు హాజరైన కార్పొరేటర్ గీత



బయటికి వెళ్లేందుకు దారిలేక..



భయం భయంగా ఇంటి నుంచి బయటికి వస్తూ..

పనులిట్ల.. పోవుడెట్ల ?

• నత్త నడకన స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులు • తీవ్ర ఇబ్బంది పడుతున్న స్థానికులు • పెండింగ్ పనులు పూర్తి చేయాలని ప్రజల డిమాండ్





ప్రమాదకరంగా వరద నీటి కాల్వ

రామంతాపూర్ : డివిజన్ పరిధి వివేక్‌నగర్‌లో రూ. కోటితో గత 4 నెలల క్రితం ప్రారంభించిన వరద నీటి కాల్వ పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పనులు ప్రారంభించిన అనంతరం మధ్యలోనే చాలా రోజులు నిర్మాణాలు నిలిపేయడంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన చెందుతున్నారు.

ఇళ్లనుంచి బయటికి రావడానికి ఇబ్బంది..

డ్రెయిన్ నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలో ఓ వైపున ఉన్న ఇళ్ల నుంచి బయటకు రావడానికి దారి లేకపోవడంతో నాలాపై కట్టెలతో ఏర్పాటు చేసిన వంతెనపై భయం భయంగా నడుస్తూ ఎప్పుడు పడిపోతామోనని ఆందోళన చెందుతున్నారు.

కార్పొరేటర్ ఆగ్రహం..

నాలా నిర్మాణ పనుల్లో జాప్యం కారణంగా అధికారులపై స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. యుద్ధ ప్రాతిపదికన పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని, లేదంటే అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ హెచ్చరించారు.

కలుషిత తాగునీటి సరఫరా..

మల్లాపూర్: డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్ రెండో బ్లాక్‌లో గతవారం రోజులుగా డ్రైనేజీ నీరు తాగునీటి సరఫరా అవుతుందని, నెహ్రూనగర్ వాసి రామాంజనేయులు తెలిపారు. దీనిపై జలమండలి అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. కలుషిత నీరు తాగి చాలా మంది అనారోగ్యాలపాలవుతున్నామని వాపోయారు. ఇప్పటికైనా తాగునీటి లీకేజీలకు మరమ్మతులు చేపట్టాలన్నారు.

నెహ్రూనగర్‌లో పారుతున్న డ్రైనేజీ నీరు



ఏకలవ్య సొసైటీ భవనానికి శంకుస్థాపన



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఏకలవ్య సొసైటీ ప్రతినిధులు

అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్ గోపాల్‌నగర్ (ఏకలవ్యనగర్)లో నూతనంగా నిర్మించే ఏకలవ్య సొసైటీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎరుకల సంక్షేమానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తెలంగాణ ఎరుకల సంఘం కుర్రు రాష్ట్ర అధ్యక్షుడు రాములు, సంఘం ప్రతినిధులు ప్రభాకర్, ఏకలవ్య సొసైటీ అధ్యక్షులు భానాపురం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, కోశాధికారి బానాపురం యుగంధర్, ప్రతినిధులు ఆనంద్‌రావు, విజయ్‌కుమార్, సభ్యులు గోపాల్‌నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారోత్సవం

పోచారం: పోచారంలోని 'సంస్కృతి టౌన్‌షిప్ ఫ్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్'కు జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా గెలిచిన బెజ్జంకి హరిప్రసాదరావుకు ఎన్నికల కమిటీ ధృవీకరణపత్రం అందజేసింది. ఎన్నికల కమిటీ సభ్యుడు సీహెచ్. సాయికుమార్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు హరిప్రసాదరావు, కార్యవర్గ సభ్యులు ప్రగతి, ప్రతిభ, సరిత ప్రమాణస్వీకారం చేశారు.

వ్యతిరేకించిన ప్రత్యర్థి వర్గం..

ఎన్నికల ప్రక్రియ పలు ఆరోపణలు ఉన్నందున ప్రమాణ స్వీకారోత్సవాన్ని ప్రత్యర్థి వర్గం తీవ్రంగా వ్యతిరేకించింది. దీంతో అసోసియేషన్ ఆఫీస్‌లో జరగాల్సిన ప్రమాణస్వీకారోత్సవం ఆఫీస్ వెలుపల జరిగింది. కమిటీలో మొత్తం 12 మంది సభ్యులు ఉంటే కేవలం నలుగురితోనే ప్రమాణస్వీకారం చేయడాన్ని వ్యతిరేకించారు. అధ్యక్ష అభ్యర్థులకు వచ్చిన ఓట్లను రీకౌంటింగ్ చేయాలని డిమాండ్ చేశారు. హరిప్రసాదరావును అధ్యక్ష పదవీబాధ్యతలు నిర్వర్తించనీయమని, ప్రత్యర్థి భరత్ స్పష్టం చేశారు.



అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన హరిప్రసాదరావు

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

అల్వాల్: అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అల్వాల్ రామ్‌నగర్‌లో నివసించే నర్సింహులు (42) కూలీ పనిచేసుకుంటూ. జీవనం సాగిస్తుండేవాడు. అతడికి భార్య, ఇద్దరు కుమార్తెలు సంతానం. కాగా గురువారం ఉదయం అల్వాల్‌లోని మద్యం షాప్ వద్ద మద్యం సేవించిన అనంతరం రోడ్డుపై అపస్మారక స్థితిలో పడిఉన్నాడు. విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు పరిశీలించగా అప్పటికే అతడు మృతిచెందాడు. మద్యం తాగిన అనంతరం ఫిట్స్ వచ్చి ఉండొచ్చని, పోలీసులు భావిస్తున్నారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం



శైలేందర్ (ఫైల్)

అల్వాల్: వ్యక్తి అదృశ్యమైన ఘటన నేరేడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వినాయక్‌నగర్ కాలనీలో నివసించే శైలేందర్(46), ఈనెల 22న టిఫిన్ చేసి వస్తానని బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో అతడి ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయ హ్యాండ్‌బాల్ జట్టుకుఎంపిక

ఘట్‌కేసర్: మున్సిపాలిటీ అంకుషాపూర్‌లోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహేంద్రహిల్స్ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు జాతీయ హ్యాండ్‌బాల్ జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జాతీయ జట్టుకు ఎంపికైన క్రీడాకారిణులు అనుష, కల్పనను ప్రిన్సిపాల్ స్నేహలత గురువారం అభినందించారు. ఆమె మాట్లాడుతూ.. కళాశాలలో చదువుతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. క్రీడలతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఈనెల 27 నుంచి తమిళనాడు దిండిగల్ జేఎస్‌టీయూ ఆర్ట్స్ కళాశాలలో జరగనున్న 46వ జూనియర్స్ బాలికల జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ చాంపియన్‌షిప్–2024 పోటీల్లో వారు పాల్గొననున్నారు. శిక్షకురాలు పద్మిని గుప్తా, బిక్షపతియాదవ్, క్రీడాకారులు పాల్గొన్నారు.



ఆనంద్‌నగర్ కాలనీ నూతన సంక్షేమ సంఘం ప్రతినిధులు

కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక

కుషాయిగూడ: మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ, ఆనంద్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షుడిగా శివరామప్రసాద్, ఉపాధ్యక్షులుగా కైలాష్‌శర్మ, కృష్ణహరి, ప్రధాన కార్యదర్శిగా గోవింద్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా వెంకట్‌రెడ్డి, సూర్యప్రకాష్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా ఎస్. దేవేందర్‌కుమార్, కాళిదాస్, కోశాధికారిగా ఎస్ఎన్. చారి, కల్చరల్ సెక్రటరీగా యాదిరెడ్డి, కృష్ణారావుతో పాటుగా కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శివరామప్రసాద్ మాట్లాడుతూ.. అందరి సహకారంతో కాలనీని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బోడుప్పల్: విద్యుత్ మరమ్మతుల కారణంగా 33/11 కేవీ బోడుప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం పలు కాలనీల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ వినయ్‌కుమార్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు బాలాజీహిల్స్, పద్మావతి కాలనీ, రాజశేఖర్ కాలనీ, సూర్య హిల్స్, నవోదయకాలనీ, హేమానగర్, కుమ్మరికుంట, మెక్‌డల్ కాలనీ, తిరుమల మెడోస్, గాయత్రీ హిల్స్, సప్తగిరిహిల్స్, మల్లయ్యనగర్, వాసవీ నగర్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

మారుతీనగర్ ఫీడర్ పరిధిలో ...

ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు భవానీనగర్, సుభాష్‌నగర్, మనసాని కాలనీ, ఎస్‌బీఆర్ కాలనీ, లెక్చరర్స్ కాలనీ, మణికంఠనగర్, మారుతీనగర్, టెలిఫోన్ కాలనీ, రాంరెడ్డినగర్‌లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ద్వారకానగర్ ఫేస్–1, ఆంజనేయనగర్, కేశవనగర్, ఉదయ్‌నగర్, బృందావన్‌కాలనీ, ఆనంద్‌నగర్, శ్రీనివాస్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ వేణుగోపాల్ వివరించారు.

మల్లాపూర్: మల్లాపూర్ 33/11 కేవీ నోమా సబ్‌స్టేషన్ నర్సింహానగర్ ఫీడర్ పరిధిలో విద్యుత్ ఫీడర్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నర్సింహానగర్, శివహోటల్ అన్నపూర్ణ కాలనీ, మీర్‌పేట్, సాయిగార్డెన్స్ ఏరియాలో విద్యుత్‌సరఫరా ఉండదని విద్యుత్ ఏఈ నాగరాజు తెలిపారు.

నాచారంలో..

◆ 11 కేవీ శాంతిగార్డెన్ ఫీడర్ పరిధిలో శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 11.30 వరకు శాంతి గార్డెన్ అపార్ట్‌మెంట్స్, ఇందిరానగర్, కాంక్రీట్ ప్లాజా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, నాచారం విద్యుత్ ఏఈ నాగరాజు తెలిపారు.

మేడిపల్లి: 11కేవి చెంగిచెర్ల పీ అండ్ టీ ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా 33/11 కేవీ పీఅండ్‌టీ కాలనీ ఫీడర్ పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం 12.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పీఅండ్‌టీ కాలనీ, వెస్టు కమలానగర్, విశ్వం విహార్ కాలనీ, సుమ రెసిడెన్సీ, గురు ఎన్‌క్లేవ్, భగత్‌సింగ్ నగర్, అయోధ్యకాలనీ, ఎస్‌ఎస్‌కాలనీ, ఎస్‌సీకాలనీ, సాయినగర్, బాపూజీనగర్, అరుణోదయ కాలనీల్లో విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని ఏఈ ప్రదీప్‌కుమార్ కోరారు.

ఉప్పల్: ఆదర్శనగర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు సాయిరాంనగర్, ఆదర్శ్‌నగర్, ఆనంద్‌నగర్, మెక్‌డోల్ కాలనీ, న్యూ హేమానగర్, పద్మావతి కాలనీ, వెస్ట్ బాలాజీహిల్స్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ తెలిపారు.

శ్రీవారికి చందనసేవ



మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీవేంకటేశ్వర దేవస్థానంలో మూలవిరాట్‌కు ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా చందనసేవ నిర్వహించారు. ప్రధాన అర్చకులు ముదుంబై వేంకటరమణాచార్యులు మాట్లాడుతూ.. గురువారం ఏకాదశి తిథి ఉండటంతో ఈ సేవ నిర్వహించామన్నారు. ఈవో రవీందర్‌రెడ్డి, అర్చకులు తులసీరమణాచార్యులు, క్లర్క్ సుధాకర్, భక్తులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దప్పట్ల పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని హనుమాన్‌పేటలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఏవీ.స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు హాజరై పారిశుద్ధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. వెంకటేష్‌యాదవ్, పీవీ.శ్రీనివాస్, రాజు, రాంచందర్, పీవీ.సత్యనారాయణ, నాగరాజు, జీఎస్‌వీ.సతీష్, పరమేష్, బాలరాజుయాదవ్, శంకర్, ప్రవీణ్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ క్రియాశీల సభ్యత్వ నమోదు

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్‌కు చెందిన బీజేపీ పార్టీ క్రియాశీల సభ్యత్వాలను గురువారం సభ్యత్వ నమోదు ఇన్‌చార్జి పాతగాని గోపాల్‌గౌడ్‌కు మల్లాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నేత సంగిశెట్టి రవీందర్‌సాగర్ అందజేశారు. పెద్దఎత్తున సభ్యత్వ నమోదు చేయించిన రవీందర్‌సాగర్‌ను ఆయన అభినందించారు. బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వాలను అందజేస్తున్న రవీందర్‌సాగర్



వార్షికోత్సవ వేడుకల్లో మేయర్ అజయ్‌యాదవ్

కృషి, పట్టుదలతో ఉజ్వల భవిష్యత్తు

బోడుప్పల్: కృషి, పట్టుదలతో పాటు ప్రణాళికాబద్ధంగా చదువుకుని విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్‌యాదవ్ అన్నారు. బోడుప్పల్ ఆర్ కన్వెన్షన్‌లో జరిగిన జేజీఆర్ ఉన్నత పాఠశాల 23వ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యారంగంలో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని అందుకు అనుగుణంగా విద్యాబోధన చేయాలన్నారు. చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా శిక్షణ ఇవ్వాలని, నైతిక విలువలు, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలన్నారు. డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతికిశోర్‌గౌడ్, కార్పొరేటర్ రాసాల వెంకటేష్‌యాదవ్, పాఠశాల కరస్పాండెంట్ గంగరాజు, ఇన్‌చార్జి విజయకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఐ శతాబ్ది ఉత్సవాలు

బోడుప్పల్: మేడిపల్లి మండల సీపీఐ ఆధ్వర్యంలో శతాబ్ది ఉత్సవాలు బోడుప్పల్ ఇందిరానగర్‌లో ఘనంగా నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి మేడిపల్లి మండల సీపీఐ కార్యదర్శి రచ్చ కిషన్, కామ్రేడ్ రచ్చ వాసుదేవ్ హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. సీపీఐ ప్రజల పక్షాన నిలుస్తూ.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. దండు రమేష్, లక్ష్మి, ప్రమీల, బాపరాజు, మాధవి, మహాలక్ష్మి, ఐలయ్య, ఎండీ అన్వర్, కనకయ్య, సోమరాజు, అండాలు, ఇస్తారి పాల్గొన్నారు.

మల్కాజిగిరి: సీపీఐ శతాబ్ది ఉత్సవాలు మల్కాజిగిరిలో ఘనంగా జరిగాయి. మండల సహాయ కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో మల్కాజిగిరి చౌరస్తాలో పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి సాయిలుగౌడ్ మండల కార్యదర్శి యాదయ్యగౌడ్‌లు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. అమరవీరుల త్యాగాలతో సీపీఐ పార్టీ ఆవిర్భవించిందన్నారు. నాయకులు నర్సింహ, అశోక్, రాములు, అజీష్, వెంకటేష్, ఆనందరావు, వెంకటరమణ, కమలాకర్, ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం..

మల్లాపూర్: ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించేది కమ్యూనిస్టులేనని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, వర్గ సభ్యులు వీఎస్.బోస్ అన్నారు. మల్లాపూర్ సీపీఐ సమితి ఆధ్వర్యంలో మల్లాపూర్ చౌరస్తాలో ఎర్రజెండాను బోస్ ఎగురవేశారు. సీపీఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి దామోదర్‌రెడ్డి, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్‌రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి సత్యప్రసాద్, సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ, మల్కయ్య, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరానగర్‌లో జెండా ఆవిష్కరణలో సీపీఐ నేతలు



మల్కాజిగిరి చౌరస్తాలో సీపీఐ జెండా ఆవిష్కరణ